# సంగ్రహణాత్మక మూల్యాంకనం

# తెలుగు (ప్రథమభాష) మాదిరి ప్రశ్నాపత్రం

# పేపర్–II పార్టు – A & B

**మార్కులు : 40** **సమయము : గం॥ 2.45 ని॥**

సూచనలు :
1. ప్రశ్నపత్రంలో పార్ట్–ఎ, పార్ట్–బి అనే విభాగాలుంటాయి.
2. పార్ట్–ఎ ప్రశ్నలకు జవాబుపత్రంలో సమాధానాలు వ్రాయాలి.
3. పార్ట్–బి ప్రశ్నలకు ప్రశ్నపత్రంలోనే సమాధానాలు వ్రాసి, జవాబుపత్రానికి జతచేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వాలి.
4. మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదువుకోవడానికి, మిగతా 2–30 ని॥లు జవాబులు వ్రాయడానికి కేటాయించబడింది.
5. వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే అంతర్గత ఎంపిక ఉంటుంది. మిగిలిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.

## పార్టు – ఎ

**I. అవగాహన – ప్రతిస్పందన (12 మా)**

అ. 1. ఈక్రింది వాక్యాలను సంఘటన వరుసక్రమంలో రాయండి. 4 × 1 = 4మా.

అ. దశరథుని మాటలకు విశ్వామిత్రుడు అగ్గిమీద గుగ్గిలమైనాడు.

ఆ. మిథిలతో అహల్యా గౌతముల పెద్దకుమారుడైన శతానందుడు రామదర్శనం చేసుకున్నాడు.

ఇ. ఇచ్చినమాట ప్రకారం జనకుడు సీతారాముల వివాహం జరపడానికి సంసిద్ధుడయ్యాడు.

ఈ. నారదమహర్షి ఒకనాడు మునిశ్రేష్ఠుడైన వాల్మీకి ఆశ్రమానికి వచ్చాడు.

ఆ. కింది పద్యమును చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు తగు జవాబులివ్వండి. 4 × 1 = 4మా.

సత్యసూక్తి ఘటించు, ధీజడిమ మాన్చు
గౌరవమొసంగు జనులకు కలుషమడచు
కీర్తి ప్రకటించు చిత్త విస్ఫూర్తి జేయు
సాధుసంగంబు సకలార్థ సాధనంబు.

2. జనులకు కలుషమును పోగొట్టేదేది ?

3. సూక్తి అంటే ఏమిటి ?

4. సాధుసంగమనగానేమి ?

5. ఈ పద్యానికి శీర్షిక ప్రకటించుము ?

ఇ. కింది పేరా చదివి ప్రశ్నలకు తగు జవాబులిమ్ము. $4 \times {}^1/_2 = 2$మా.

సాహితీ సృజనలో అంతర్జాతీయ కీర్తినందుకొన్న మహాకవి రవీంద్రనాథ్ ఠాగూర్ కవిగా, రచయితగా, తత్వవేత్తగా, సంగీతజ్ఞుడిగా, చిత్రకారునిగా బహుముఖ ప్రజ్ఞ గడించారు. ఈయన పేరు చెప్పగానే వెంటనే స్ఫురించేవి 'జనగణమన గీతం' గీతాంజలి. జనగణమన మన జాతీయగీతంగా పేరొందినది. బంగ్లాదేశ్ జాతీయగీతం కూడా వీరి లేఖిని నుండి వెలువడినవే. ఇలా రెండు జాతీయగీతాల నందించిన కవిగా, అపూర్వ చరిత్రను సృష్టించారు. శాంతినికేతన్ పేరున ఆదర్శ విద్యాలయాన్ని స్థాపించి గురుదేవుడుగా కీర్తింపబడ్డారు. 1913 లో నోబెల్ బహుమతిని అందుకున్నారు.

**ప్రశ్నలు :**

6. రవీంద్రుని పేరు చెప్పగానే స్ఫురించే రచనలేవి ?

7. ఎవరి రచనలు ఏదేశాలు జాతీయగీతాలుగా స్వీకరించాయి ?

8. రవీంద్రునికి ఖ్యాతినందించిన విద్యాలయమేది ?

9. పై గద్యము ననుసరించి ఒక ప్రశ్న తయారుచేయండి ?

ఈ. 'లేఖ'ను చదివి, తగిన జవాబులు రాయండి. $4 \times {}^1/_2 = 2$మా.

కాకినాడ,
31-6-2016

ప్రియమైన మిత్రునకు,

ఉభయకుశలోపరి. నీ ఉత్తరం అందింది. అందులో నీ మిత్రునితో తగవు అని రాసావు. సహజంగా సహనవంతుడవైన నీవు కోపం ప్రదర్శించడం భావ్యం కాదు. మీ సమస్యను చర్చలద్వారా పరిష్కరించుకోండి. గొడవ జరిగి చాలాకాలమైనా కోపం తగ్గలేదు అనడం తప్పు. 'తన కోపమే తన శత్రువు తన శాంతమె తనకు రక్ష' అన్న సూక్తి వినలేదా. కోపం మనిషిని వివేకం కోల్పోయేలా చేస్తుంది. వివేకం కోల్పోయిన మనిషి తన స్థితినుండి భ్రష్టుడై అధోగతి పాలవుతాడని భగవద్గీత చెపుతోందికదా. కోపం ప్రదర్శించిన దుర్యోధనుడు సమూలంగా నాశనమయ్యాడు. మహర్షియైనా వ్యాసుడు కోపంవల్లనేకదా కాశీని వదిలి వెళ్ళవలసి వచ్చింది. కాబట్టి కోపాన్ని తగ్గించుకొని రవితో స్నేహం కొనసాగించు. మీఇంట్లో అందరిని అడిగినట్లు చెప్పు.

ఇట్లు
నీ ప్రియమిత్రుడు
కుమార్

చిరునామా :
సి. సూర్యనారాయణ
జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల
మోరి, మలికిపురం మండలం, తూ॥గో॥ జిల్లా.

**ప్రశ్నలు :**

10. ఉత్తరం ఎవరినుద్దేశించి రాసాడు ?

11. అందులోని సూక్తి యేది?

12. ఇందులో కృష్ణ భగవానుని ప్రమేయం వచ్చిందా ?

13. దీనినను సరించి ఒక ప్రశ్న తయారుచేయండి ?

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత (18 మా)

ఉ. ఈక్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. $2 \times 2 = 4$మా.

14. కైకేయి పాత్ర స్వభావాన్ని రాయండి ?

15. 'సీతను రాముడికి అప్పగించడమే అన్నివిధాలా మంచిది' అని హితవు పలికిన విభీషణుని మాటలనుబట్టి మీరేమి గ్రహించారు ?

ఊ. కింది ప్రశ్నకు పది, పన్నెండు వాక్యాలలో సమాధానాలు రాయండి. $1 \times 4 = 4$మా.

16. రామాయణాన్ని చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను విశ్లేషించండి.

లేదా

సీతాలక్ష్మణ సమేతుడై శ్రీరాముడు వనవాసానికి వెళ్ళడానికి గల పరిస్థితులు విశ్లేషించండి.

ఋ. ఏవేని రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. $2 \times 5 = 10$మా.

17. మీరు చూసిన పల్లెటూరులోని మనుషుల మధ్య సంబంధాలు, అక్కడి ప్రకృతి దృశ్యాలను వర్ణిస్తూ మీ మిత్రునకు లేఖ రాయండి.

లేదా

నవసమాజంలో విద్యార్థుల పాత్ర అనే అంశంమీద వ్యాసం రాయండి.

18. గ్రంథాలయాల ఆవశ్యకత, ప్రయోజనాలు, సంరక్షణ గురించి అవగాహన కల్పిస్తూ కరపత్రం తయారుచేయండి.

లేదా

మీకు నచ్చిన ఒక దృశ్యాన్నిగాని, సన్నివేశాన్నిగాని వర్ణించండి.

# సంగ్రహణాత్మక మూల్యాంకనం-III

## తెలుగు (ప్రథమభాష) పేపర్-II

## 10వ తరగతి      పార్టు-B

**మార్కులు : 10** **సమయము : 30 ని॥**

**విద్యార్థి పేరు : ............................................................ సెక్షన్ : ................. రోల్ నెం. ...........**

| విద్యాప్రమాణాలు | అవగాహన-ప్రతిస్పందన | వ్యక్తీకరణ-సృజనాత్మకత | భాషంశాలు | మొత్తం |
|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | | | | |
| కేటాయించిన మార్కులు | | | | |
| పొందిన మార్కులు | | | | |
| గ్రేడు | | | | |

**విద్యార్థులకు సూచన :**

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. విభాగం-ఆ (పార్టు-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రంనందే రాసి విభాగం-అ (పార్ట్-ఎ) కి సమాధానపత్రమును జతచేసి ఇవ్వవలెను. $20 \times {}^1/_2$ = 10మా.

## పార్టు - బి

**ఈక్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానాలు గుర్తించి, వాటికెదురుగా ఇవ్వబడిన కుండలీకరణాలలో ఆ సమాధానపు అంకెను నమోదుచేయండి.** $20 \times {}^1/_2$ = 10మా.

1. 'ఇప్పుడు నా వృత్తాంతము పరులతో జెప్పికోలును యుక్తముగాదు' - ఈ వాక్యానికి ఆధునిక వచనాన్ని గుర్తించండి. (     )
   1) ఇప్పుడు నా వృత్తాంతం పరులతో చెప్పుకోవడం యుక్తం కాదు.
   2) ఇప్పుడే నా వృత్తాంతం పరుల్తో జెప్పికోలును యుక్తముగాదు.
   3) ఇపుడు నాదు వృత్తాంతంబు ఇతరులతో చెప్పికోడం యుక్తముగాదు.
   4) ఇప్పుడూ నా వృత్తాంతము పరులతోడ జెప్పికోలును యుక్తంబు గాదు.

2. లోభము మోహమును బుట్టించును - ఈ వాక్యానికి ఆధునిక వచనం గుర్తించండి. (     )
   1) లోభమునే మోహంబును బుట్టించును    2) లోభాద్మోహముత్పాద్యతి
   3) లోభం మోహాన్ని పుట్టిస్తుంది    4) లోభముతో మోహంబును బుట్టును

3. సుమతి సూర్యోదయమును ఆపినది - దీనికి కర్మణి వాక్యం గుర్తించండి. ( )

1) సుమతి సూర్యోదయం ఆపింది 2) సూర్యోదయము సుమతిచేత ఆపబడినది

3) సూర్యోదయంచేత సుమతి ఆపబడినది 4) సుమతికూడా సూర్యోదయం ఆపింది

4. ఈ విషయం బౌద్ధమత గ్రంథాలచేత తెలియబడుచున్నది - కర్తరి వాక్యం గుర్తించండి. ( )

1) బౌద్ధమత గ్రంథాలు ఈ విషయమును తెలియజేస్తున్నాయి.

2) బౌద్ధమత గ్రంథాలకు ఈ విషయం తెలుసు.

3) ఈ విషయం తెలుసు బౌద్ధమత గ్రంథాలకు.

4) బౌద్ధమత గ్రంథాలలో ఈ విషయం ఉంది.

5. "వరికుప్ప చేలో నీరు పడ్డది, నీవు రావాలి", అని రచయితతో కోటయ్య అన్నాడు - దీనికి పరోక్ష కథనం గుర్తించండి.

1) వరికుప్ప చేలో నీరు పడిందని కోటయ్య అన్నాడు.

2) వరికుప్ప చేలో నీరు పడ్డదని, రచయితను రమ్మని కోటయ్య రచయితతో అన్నాడు.

3) వరికుప్ప చేలో నీరు పడిందని అన్నాడు.

4) చేలో వరికుప్పకు నీరు చేరిందని కోటయ్యతో రచయిత అన్నాడు.

6. వఱదైన చేను దున్నవద్దని కవి అన్నాడు - ప్రత్యక్ష కథనం గుర్తించండి. ( )

1) "వఱదైన చేను దున్నకూడదు" అని కవి అన్నాడు.

2) "వఱదైన చేనును దున్ను" అని కవి అన్నాడు.

3) "వఱదైన చేను దున్నవద్దు" అని కవి అన్నాడు.

4) కవి అన్నాడు "వఱదైన చేను దున్నుము" అని.

7. స్త్రీల సమూహం మాకు ప్రేరణ నిచ్చింది - వ్యతిరేకార్థక వాక్యాన్ని గుర్తించండి. ( )

1) స్త్రీల సమూహానికి మేము ప్రేరణ నివ్వలేదు.

2) స్త్రీల సమూహంలో మా ప్రేరణ నివ్వలేదు.

3) స్త్రీల సమూహం మా ప్రేరణ గ్రహించలేదు.

4) స్త్రీల సమూహం మాకు ప్రేరణ నివ్వలేదు.

8. ఆమె పాటలు విని, వంట చేసింది - ఏరకమైన వాక్యమో గుర్తించండి. ( )

1) సంశ్లిష్టం 2) సంయుక్తం 3) చేదర్థకం 4) భావార్థకం

9. రామలక్ష్మణులు అడవికి వెళ్ళారు - ఏరకమైన వాక్యమో గుర్తించండి. ( )

1) సంయుక్తం 2) చేదర్థకం 3) ప్రార్థనాథ్యర్థకం 4) విధ్యర్థకం

10. అలాంటి మాటల్ని మీరెలా భరించగలిగారు? - ఏరకమైన వాక్యమో గుర్తించండి. ( )

1) సంశ్లిష్టం 2) విధ్యర్థకం 3) ఆశీరార్థకం 4) ప్రశ్నార్థకం

11. చిన్నతనంలో చదువుకొన్నట్లయితే తర్వాత సంపాదించుకోవచ్చు – ఇది ఏరకమైన వాక్యమో గుర్తించండి. ( )

1) విధ్యర్థకం 2) చేదర్థకం 3) సంశ్లిష్టం 4) సామాన్యవాక్యం

12. అల్లరి చేయవద్దు – ఇది ఏరకమైన వాక్యమో గుర్తించండి. ( )

1) నిషేధార్థకం 2) ప్రశ్నార్థకం 3) సంశ్లిష్టం 4) సంయుక్తం

13. సామాన్యులు కూడా అద్భుతాలు సాధించగలరు – ఇది ఏరకమైన వాక్యమో గుర్తించండి. ( )

1) విధ్యర్థకం 2) సామర్థ్యార్థకం 3) నిషేధార్థకం 4) చేదర్థకం

14. దీర్ఘాయుర్దాయము కలుగుగాక – ఇది ఏరకమైన వాక్యమో గుర్తించండి. ( )

1) విధ్యర్థకం 2) సంశ్లిష్టం 3) ఆశీరాద్యార్థకం 4) చేదర్థకం

ఈక్రింది జాతీయాలను ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.

15. కలుపుతీయడం :

16. శ్రీరామరక్ష :

17. బ్రహ్మాస్త్రం :

ఈక్రింది పదాలతో వాక్యప్రయోగం చేయండి.

18. రూపుమాపడం :

19. కంపించిపోవడం :

20. కష్టఫలం :